# మతం ముసుగులో మారణహోమం

మానవజాతి ఈ భూమిపై ఆవిర్భవించి యిప్పటికి ఎన్నో ఎన్నెన్నో తరాలు గడిచాయి. ఎన్నెన్నో మతాలు ఆవిర్భవించి మానవ జీవనాన్ని వివిధ రకాలుగా నియంత్రించి కాలగర్భంలో కలిసిపోయాయి. మనిషిలోని అమాయకత్వాన్ని, అజ్ఞానాన్ని ఆసరాగా చేసుకొని, వివిధ మతాలు ఆవిర్భవించి వాటి వాటి స్వప్రయోజనాలను అద్భుతంగా పొందాయి. కాని ఏ ఒక్క మతం ఈ భూమిపై స్థిరము, శాశ్వతము కాదు, కాలేవు. ఒక దేశంలో మానవులకు వివిధ సందర్భాల్లో దర్శనం యిచ్చిన వివిధ భగవంతుల రూపాలు ఇతర దేశస్తులకు మచ్చుకైనా కన్పించలేదు. సాక్షాత్కరించలేదు. ఒక ప్రదేశంలో కన్పించిన దైవరూపం మిగిలిన దేశవాసులకు కన్పించలేదంటే! ఇక్కడ ఆధునిక మానవుడు తనదైన ఆలోచనలతో ఈ మతాలను అర్థం చేసుకొనవచ్చు. గతకాలంలో ఆఫ్రికాదేశాలలో ఎన్నో మతాలుండేవి. అక్కడ వారు దైవస్వరూపాలు కన్పించేవని చెప్పారు. ఆ దైవాలకు ప్రతి సంవత్సరం వెళ్ళిళ్ళు కూడా చేసేవారు. కాలగమనంలో ఆ మతాలన్నీ కల్పితాలనియు, మానవ జాతిని నియంత్రణ చేయడానికి అతి అందమైన కట్టుకథలతో నియంత్రించారని మానవుడు అర్థం చేసుకొనడంతో ఆనాడు ఆ మతాలు ప్రాబల్యం కోల్పోయి కాలగర్భంలో కలిసిపోయాయి. ఆనాడు అక్కడ మతాల పేరుతో కొన్ని కొన్ని దైవ పూజలు, దైవ ఆచారాలు నిర్దేశించి అమలు చేయించారు. కాని అలాంటి దైవపూజలు, దైవ ఆచార పద్ధతులను ప్రపంచంలోని యితర దేశవాసులు ఆచరించలేదు. అలా అని ఆ యితర దేశవాసులు ఎవరూ నాశనం అవ్వలేదు. అత్యంత ఉన్నత దేశాలుగా రూపొందాయి. దీన్ని బట్టి మనిషికి తెలసింది, మతం ముసుగులో బ్రతకడానికి తెలివైన మానవ జాతి ఈ దైవ పూజలు, ఆకారాలు గుర్తించారని విశదమగుచున్నది.

పూజలు, దైవ సంప్రదాయాలు నిజమైనవైతే అట్టి వాటిని ఆచరించని దేశవాసులెప్పుడో నాశనమయిపోవాలి కదా? మతం ముసుగులో మారణ హోమం ఆనాడు చాలా ఆఫ్రికా దేశాలలో జరిగినది. ఫలానా పూజ, ఫలానా బలి లేదా దానం చేస్తేనే 'పాపం' పోతుంది, పుణ్యం వస్తుందని ఆనాడు నమ్మించి బ్రతికిన మతాలు ఎన్నో, ప్రార్థనా స్థలాల చుట్టూ నూట ఒకటి లేదా ఒక వందసార్లు రోజు ప్రదక్షణం చేస్తే మనోవాంచ సిద్ధిస్తుందని నమ్మించి బ్రతికిన మతాలు ఆనాడు కలవు. ఈవిధమైన మతాచాలను అమలుపరచే వాళ్ళు మాత్రం వాళ్ళ సొంతం కొరకు ఎలాంటి పూజాదిక్రమాలు చేసేవారు కాదు. ఆనాటి ఆఫ్రికా మతాలు వారివారి ప్రాంతీయ భాషలో కాకుండా అర్థం అవ్వని భాషాపదాలలో ఉండేవి. ఎదుటివారి ఆపదని ఆసరాగా తీసుకొని ఆనాటి మతాచారులు దోపిడీ చేసేవారు. ఒక మతంలో కన్పించని దేవుడు వేరు మతం వార్కి కన్పించడు, వినిపించడు. ఇదే ఆనాటి దేవుళ్ళ నిజ స్వరూపం. మనిషి మానసిక లక్షనాలలో ఒక ప్రధానమైనది మార్పు ఆశించడం. ఈ ఒక్క లక్షణం కారనంగా నూతన మతాలు ఆవిర్భావం, మత మార్పిడి సహజమైనవి. ఆనాడు మతాచార్యులు వింత ప్రవర్తన కలిగి ఉండేవారు. ఈ మతాచార్యులతో ఒక రాత్రి గడిపితే పుణ్యం ప్రాప్తించునని భావించి గడిని అజ్ఞాన స్త్రీలు ఆనాటి సమాజాలలో కోకొల్లలు. ఇవన్నీ చీకటి రహస్యాలు. ఆనాడు ఆ మతాచార్యుల పాదాలను తాకితే పుణ్యం వచ్చేస్తుందని ఆనాటి మావన అజ్ఞానం. ఎవరి పాపాలను ఎవరూ మార్చలేరు. మతం ముసుగులో చీకటి రహస్యాలు ఎన్నో ఎన్నెన్నో! చీకటిలోనే మనిషి నిజరూపం బయట పడుతుంది. కొన్ని మతాలలో కొన్ని కొన్ని జాతి ప్రజలను వెలివేయడం, రక్షించడం, విద్యను నేర్చుకొనడానికి ప్రయత్నిస్తే వారి నాలికను కోసి వేయడం ఇవి ఆనాటి ఆఫ్రికా మానవ సమాజాలలో మతం ముసుగులో జరిగిన మారణ హోమాలు. మనిషి పూర్తి విద్యావంతుడు కానంతవరకూ ఇలాంటి మతాలు పబ్బంగడుపుకొంటూనే ఉంటాయి.

సాటి మనిషిని ప్రేమించి సాటి మనిషిలో దైవాన్ని గుర్తించగలిగే మతం నిజమైనమతం. రోగగ్రస్తులను, కుష్టువారిని వెలివేసి దూరం ఉంచే మతాన్ని దేవం మెచ్చడు. ప్రేమతత్తమే దైవమతం. దీనిని మించిన ఉన్నతమతం ఈ ప్రపంచంలో వేరేది ఉండదు.

ఆనాడు దుర్మార్గ మతాచార్యులను ప్రశ్నించిన వారిని నిర్ధాక్షణ్యంగా చంపివేసేవారు. ఎవరి మతం గొప్పదనే మతాల పోరాటాలలో రక్తతర్పణం, రక్తధారలు, అనేకానేకం జరిగినవి. చివరికి ఆయా మతాలు కాలగర్భంలో కనుమరుగైపోయినవి.

సాటి మనిషిని ప్రేమించే మతమే భగవంతుని యొక్క నిజమైన మతం.

ఎవరిచావు దేనిలో?

గత జన్మలలో మరణ ఋణం మిగిలిపోయిన వ్యక్తులు ఈ జన్మలో వివిధ వ్యక్తులుగాను, జంతువులుగాను జన్మిస్తుంటారు. వీరి వీరి మరణాలకు ఆయా వ్యక్తులక్కారణంగాను, ఆయా జంతువుల క్కారణంగాను ఏర్పడతాయి. దీనినే ఎవరి మరణం ఎవరి చేతులలో అందురు. మనిషి మరణ ఘడియలు, మరణ వేదన, మరణకారకులు ముందుగానే నిర్ణయింపబడతాయి. ఈ నిర్ణయానికి అసలు కారణం గతజన్మలలోని పరస్పర శత్రుత్వమే. గత జన్మల ఋణంతో ఈ జన్మ, గతజన్మ ఋణంతోనే ఈ జన్మ మరణం.

**– పి. గిరిరాజు సిద్ధాంతి**

Click here to get your free novaPDF Lite registration key